క్లుప్తంగా

ఎల్ఐసీ ఆధ్వర్యంలో సోలార్ లైట్లు ఏర్పాటు


లైటు ఏర్పాటు చేయిస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

మఠంపల్లి : మండలంలోని పెదవీడులో అత్యధికంగా ఎల్ఐసీ పాలసీలు చేయడంతో బీమా గ్రామంగా ఎంపిక చేసి ఎల్ఐసీ నుంచి గ్రామానికి రెండు సోలార్ లైట్లు అందజేసినట్లు ఎల్ఐసీ ఏజెంట్ సాముల వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం గ్రామంలో శ్మశాన వాటిక ముందు, మడేలయ్య ఆలయం ముందు సోలార్ లైట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్ శివశంకర్, గ్రామస్తులు సీతారాంరెడ్డి, ఆదినారాయణరెడ్డి, వీరస్వామి, మట్టారెడ్డి, విశ్వరూపాచారి, నరసింహారెడ్డి, నర్సిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుపై ఎస్టీయూ ప్రచారం


ఉపాధ్యాయులకు ఓటు నమోదు పత్రాలు అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై ఎస్టీయూ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి అంకిరెడ్డి, సురగాని లింగయ్యగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, సంఘం జిల్లా నాయకులు గుండు ఆదినారాయణ, కొండా రామాంజినేయులు, బాలేబోయిన పవన్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయం నూతన చైర్మన్‌కు సత్కారం


రామారావును సన్మానిస్తున్న ఏర్నేని వెంకటరత్నం బాబు, తదితరులు

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ విధేయులుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు తగిన న్యాయం చేస్తున్నారని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన వంగవీటి రామారావును శనివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో వంటిపులి వెంకటేష్, చందు నాగేశ్వరరావు, నెమ్మాది దేవమణి, లైటింగ్ ప్రసాద్, ఖాజా మొయినుద్దీన్, వేలాద్రి, సైదిబాబు, వేమూరి విద్యాసాగర్, భాస్కర్, ముస్తాఫా, వంటిపులి శ్రీను, మేకపోతుల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

టీఐఎస్ఎస్ విద్యార్థుల క్షేత్ర సందర్శన


విద్యార్థులకు తేనె ఉత్పత్తిని వివరిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

గరిడేపల్లి : సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కోసం క్షేత్ర సందర్శనలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని తుర్కయాంజల్‌లో గల టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ యూనివర్సిటీ ఎంఏ (రూరల్ డెవలప్‌మెంట్) మొదటి సంవత్సరం విద్యార్థులు మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించినట్లు కేవీకే ఇన్‌చార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.నరేష్ తెలిపారు. భూసార పరీక్ష కేంద్రం, జీవవనరుల ఉత్పత్తి కేంద్రం, వర్మీ కంపోస్టు, ఉద్యాన నర్సరీ, మల్బరీ తోటల పెంపకం, అజోల్లా, తేనేటీగల పెంపకం, చిరుధాన్యాల ఉత్పత్తులు మొదలగు వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్, సీహెచ్.నరేష్, ఎ.కిరణ్, డి.ఆదర్శ్, టి.మాధురి, ఎన్.సుగంధి, ఎస్ఏఐఆర్‌డీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ ఘంట లక్ష్మి, టీఐఎస్ఎస్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ప్రొఫెసర్ డాక్టర్ సౌరబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగులపై పోలీసుల లాఠీచార్జ్ అమానుషం

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రూప్- 1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన జీఓ నెం.29ను సమీక్షించాలని అశోక్‌నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న గ్రూప్-1 అభ్యర్థులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పోలీసుల చేత లాఠీచార్జ్ చేయించడం అమానుషమని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శనివారం ఆయన హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు.

మందుబాబులకు అడ్డాగా పాఠశాల

- ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగానే రెండు బెల్టు దుకాణాలు
- రాత్రి వేళలో స్కూల్ ఆవరణలోనే మద్యం సేవిస్తున్న మందుబాబులు
- సమస్యను పట్టించుకోవడం లేదని కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు


పాఠశాల ఆవరణలో ఖాళీ మద్యం సీసాలు


పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్ల తలుపులు విరగొట్టిన మందుబాబులు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. పాఠశాల ఎదురుగానే రెండు మద్యం (బెల్టు షాపులు) దుకాణాలు ఉన్నాయి. దీంతో నిత్యం గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన మందుబాబులు ఆయా బెల్టు దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి పాఠశాలను స్థావరంగా చేసుకొని సేవిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. పాఠశాల గేటుకు తాళం వేసినప్పటికీ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఉదయం పాఠశాల తెరిచే సమయానికి పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు, పగిలిపోయిన సీసాలు చెల్లాచెదురుగా పడి ఉండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా ఆయన పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అంగన్‌వాడీ టీచర్ పక్షం రోజుల క్రితం స్థానిక ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన పాఠశాలను సందర్శించి ఎదురుగా బెల్టు దుకాణాల యజమానులను హెచ్చరించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ మందుబాబులు అదేవిధంగా రెచ్చిపోతున్నారు. కాగా, గ్రామంలోని పాఠశాల సమస్యను పట్టించుకోని స్థానిక పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని శనివారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండవ చంద్రయ్య జిల్లా కలెక్టర్, ఎంపీడీఓకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అధికార యంత్రాంగం స్పందించి మందుబాబులకు హెచ్చరికలు జారీ చేసి పాఠశాలలో ముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

కార్యదర్శి పట్టించుకోవడం లేదు



"కలకోవలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు స్థావరంగా మారింది. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి.

– మండవ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు

ఎంపీడీఓ, పోలీసుల దృష్టికి తీసుకువెళ్లా

"గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణ రాత్రి వేళ మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన మాట వాస్తవమే. పాఠశాల ఎదురుగా ఉన్న రెండు మద్యం దుకాణాలే ఇందుకు కారణం. వాటిని మూసివేయించాలని గతంలో పలుమార్లు ఎంపీడీఓ, పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాను. ఈ విషయంలో గ్రామస్తుల సహకారం అవసరం. కొందరు నాపై కక్షసాధింపు చర్యతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం సబబు కాదు.

– దొంగరి సైదులు, పంచాయతీ కార్యదర్శి

రేపటి నుంచి దివ్యాంగుల బస్‌పాస్ మేళా

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు కోదాడ ఆర్టీసీ డీఎం శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21, 22 తేదీల్లో హుజూర్‌నగర్ పాత బస్టాండ్ ఆవరణలో, 23న మఠంపల్లిలోని ఎంపీపీ కార్యాలయంలో, 25న మేళ్లచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 28న చింతలపాలెం ఎస్‌బీఐ వద్ద బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్ పాస్ మేళాకు వచ్చే వారు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫొటోతో ఉదయం 10 గంటలకు ఆయా కేంద్రాల వద్ద హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు బస్‌పాస్ మేళా ఇన్‌చార్జ్ ఎస్‌కే అబ్దుల్ సెల్ నంబర్ 7780433533ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

మేళ్లచెరువు శివాలయంలో స్వామీజీ ప్రవచనాలు


ప్రవచిస్తున్న శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ, హాజరైన ప్రజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో నైమిశారణ్య పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ శనివారం శ్రీ శివలీలా విలాసం పురాణ విజ్ఞాన ప్రవచనాలు అద్భుతంగా ప్రవచించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామికి ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, ఆలయ రెనివేషన్ కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, సత్యనారయణరెడ్డి, భాస్కరరెడ్డి, శంభిరెడ్డి, నాగరాజు, కొండారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కోదాడలో పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది వేడుకలు

కోదాడరూరల్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించబోయే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది వేడుకలను జయప్రదం చేయాలని ఆ సంఘం పీడీఎస్‌యూ మాజీ విద్యార్థి నాయకుడు రాయపూడి చిన్ని పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో జరిగిన పీడీఎస్‌యూ పూర్వ, ప్రస్తుత నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వేడుకలను వక్తలుగా ప్రొఫెసర్ ఖాసీంతో పాటు అంబటి నాగన్నలు హాజరవుతున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 24న జరిగే అర్ధ శతాబ్ది ఉత్సవాలకు విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు, రాఘవరెడ్డి, హరికిషన్‌రావు, వి.నరసింహారావు, ఉదయగిరి, ఉదయ్, రాజీ, వేణు ఉన్నారు.

మత్స్య సంఘాల బలోపేతమే ధ్యేయం

- జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులునాయక్


మత్స్య సొసైటీ సభ్యులకు చేప పిల్లలు అందజేస్తున్న జిల్లా మత్స్య శాఖ అధికారి

మోతె : మత్స్య సంఘాల బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా మత్స్య శాఖ అధికారి బానోతు నాగులునాయక్ అన్నారు. శనివారం మోతె మండల కేంద్రంలో ప్రభుత్వం నుంచి మంజూరైన 4.50 లక్షల చేప పిల్లలను మండలంలోని మత్స్య సహకార సంఘాలకు, గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసి మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు రావిపహాడ్, హుస్సేన్‌బాద్, బుర్కచర్ల, మామిళ్లగూడెం, సిరికొండ, విభళాపురం తదితర గ్రామాల్లో సుమారుగా 70 నుంచి 80 చెరువులు, కుంటల్లో చేపలు పెంచుటకు నాలుగు లక్షల చేప పిల్లలు అందజేసినట్లు తెలిపారు. బంగారు తీగ, బొచ్చ, రవ్వ చేప పిల్లలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారిని అరుణ, బైరబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన జడ్జి శ్యామ్‌సుందర్‌కు సన్మానం


జడ్జి శ్యామ్‌సుందర్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

కోదాడరూరల్ : కోదాడ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎస్.శ్యామ్‌సుందర్ భువనగిరి కోర్టుకు సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం కోదాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి మాట్లాడుతూ.. శ్యామ్ సుందర్ కోదాడలో మూడు సంవత్సరాలు పని చేసి అందరి మన్ననలు పొందారని, ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, న్యాయవాదులు గట్ల నరసింహారావు, చింతకుంట్ల రాంరెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, హనుమంతరాజు, హేమలత, శ్రీధర్, నవీన్ ఉన్నారు.

ఉత్తమ్ సహకారంతో మండలం అభివృద్ధి


దిర్శించర్లలో మంత్రి ఉత్తమ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నేరేడుచర్ల : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి అన్నారు. నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల నుంచి ముత్యాలమ్మకుంట వరకు నూతన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ శనివారం దిర్శంచర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు అధ్వానంగా మారి నడవలేని పరిస్థితి ఉండటంతో మంత్రి ఉత్తమ్ రోడ్డు నిర్మాణానికి రూ.3.20 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, వెంకట సైదులు, శ్రీను, సైదులు, సైదిరెడ్డి, నర్సింహా, జలీల్, గోపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన అగ్రిమెంట్ చర్చలకు ముందుకు రావాలి


రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులకు నోటీస్ అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : కార్మికుల నూతన అగ్రిమెంట్ చర్చల కోసం రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావాలని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. శనివారం రైస్ మిల్ కార్మికుల వేతనాల పెంపు విషయమై హుజూర్‌నగర్ రైస్ మిల్ అసోసియేషన్ వారికి నోటీసులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ యూనియన్‌ల నాయకులు చింతకాయల రాము, సలిగంటి జానయ్య, చలువాది సైదులు, చింతకాయల పర్వతాలు, ఎర్రయ్య, వీరబాబు, తిరపతయ్య, లాలయ్య, బాలకృష్ణ, రమేష్, నవీన్, యలమంచి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత..

అదేవిధంగా రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ నాయకులు పదహారు డిమాండ్లతో కూడిన పత్రాన్ని మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావుకు శనివారం హుజూర్‌నగర్‌లో అందజేశారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, యూనియన్ నాయకులు జి.వెంకన్న, కె.రామయ్య, జి.రాంబాబు, ఎస్.శ్రీను, జె.వెంకన్న పి.వెంకటేశ్వర్లు, బ్రహ్మం, బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం


మృతదేహాన్ని వెలికి తీయిస్తున్న అధికారులు

గరిడేపల్లి : మూడు రోజుల క్రితం పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సంఘటన గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో శనివారం జరిగింది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి (50) అప్పుల బాధతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని గురువారం మృతి చెందాడు. అదేరోజు దస్తగిరి మృతదేహానికి కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, దస్తగిరి మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుని బాబాయి కొడుకు షేక్ సైదా శనివారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో తహసీల్దార్ కవిత, ఆర్ఐ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి పిడమర్తి నాగేంద్రబాబు సమక్షంలో పోలీసులు దస్తగిరి మృతదేహాన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో వెలికితీయించారు. మృతదేహానికి పాతి పెట్టిన చోటే హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్ సర్జన్ సునీల్ లోహిత పోస్టుమార్టం నిర్వహించగా, పోలీసులు పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీఓ పద్మజ


కోదాడరూరల్ : తొగర్రాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఓ పద్మజ


హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ నాగేందర్


గరిడేపల్లి : కీతవారిగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, చైర్మన్

కోదాడరూరల్ : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని డీసీఓ పద్మజ కోరారు. శనివారం కోదాడ పీఏసీఎస్ పరిధిలోని తొగర్రాయిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ ఉండే విధంగా, తాలులేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ధాన్యాన్ని వెంటనే కాంట వేసి కేటాయించిన మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ వాజిద్ అలీ, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు ప్రభాకర్‌రావు, చంద్రమౌళి, శెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, నరసింహారావు, వెంకటేశ్వరరావు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

మునగాల : మండలంలోని నేలమర్రి, నర్సింహులగూడెం గ్రామాల్లో గ్రామ సంఘ బంధం, మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ కే. రమేష్ దీనదయాళ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ సత్యం, నేలమర్రి వ్యవసాయ విస్తరణాధికారి భవాని, ఆయా గ్రామాల సంఘ బంధం అధ్యక్షులు మంగతాయారు, జాన్‌బీ, వీఏఓలు సునీత, నిర్మల, రైతులు పాల్గొన్నారు.

ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో..

మండలంలోని కొక్కిరేణి, గణపవరం గ్రామాల్లో శనివారం కొక్కిరేణి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ కే. రమేష్ దీనదయాళ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, మాజీ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

చిలుకూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ధృవకుమార్ అన్నారు. శనివారం చిలుకూరు మండలంలోని కొండాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఓ శ్రీధర్, ఏపీఎం నర్సయ్య, ఆర్ఐ సీతయ్య, ఐకేపీ సీసీలు గురుమూర్తి, స్వరూప, వీబీకే కవిత, రైతులు పాల్గొన్నారు.

లింగగిరి, శ్రీనివాసపురం గ్రామాల్లో..

హుజూర్‌నగర్‌రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.నాగేందర్ అన్నారు. శనివారం మండలంలోని లింగగిరి, శ్రీనివాసపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను లింగగిరి పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాలరావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శీలం నరసింహారావు, వీరస్వామి, నర్సిరెడ్డి, కోటిరెడ్డి, సెక్రటరీ జనార్దనరావు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

విభళాపురం, ఉర్లుగొండలో..

మోతె : మండలంలోని విభళాపురం, ఉర్లుగొండ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం తహసీల్దార్ సంఘమిత్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఏపీఎం వెంకయ్య, మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్య, రైతులు ఉప్పలయ్య, నర్సయ్య, సీసీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

గరిడేపల్లి : కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ బండ కవిత, పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణలు అన్నారు. శనివారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, ఏఓ ప్రీతమ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కమల, ఆర్ఐ రాము, సంఘం సెక్రటరీ కనకయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని వినతి


ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్‌గౌడ్ కోరారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ వి.శ్రీనివాసులుకు స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ వికలాంగుల విద్యార్థులు 12.50 లక్షల మందికి గత మూడేళ్లుగా దాదాపు రూ.4,500 కోట్ల ఉపకార వేతనాలు, బోధన రుసుము బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సదరు బకాయిలను విడుదల చేయక పోవడంతో ఆయా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వడం లేదని అన్నారు. కార్యక్రమంలో ప్రజాకళాకారుడు బాదే నరసయ్య, నాయకులు పిల్లుట్ల లింగయ్య, పందిరి యల్లారెడ్డి పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి


మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

హుజూర్‌నగర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అక్టోబర్ 21 నుంచి 23 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర కోరారు. శనివారం హుజూర్‌నగర్‌లో మహా సభల వాల్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు నిరసనగా మహిళలు పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకురాళ్లు ఐ.త్రివేణి, ఎస్.రమ, ప్రియాంక, ఝాన్సీ, నాగేంద్ర, రాజమ్మ, వెంకటమ్మ, లచ్చువమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు నెలకు రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా సహాయం అందించలేదన్నారు. అర్హులకు ప్రభుత్వమే పూర్తి సబ్సిడీతో ఆటోలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పొడిచేటి సైదులు, వాడపల్లి సంతోష్, చింతలచెరువు చంద్రయ్య, కె.భాస్కర్, సంపత్‌కుమార్, సారంగపాణి ఎగ్బాల్, ముస్తఫా, చిలకమర్రి చారి, జి.వెంకన్న, ఇమామ్, ఆకుల కార్తీక్, నగేష్, భద్రాచలం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

వివక్షకు గురవుతున్న బీసీలు

చిలుకూరు : హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈ నెల 28వ తేదీన నిర్వహించబోయే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శనివారం చిలుకూరులోని సీపీఐ భవన్‌లో బీసీ సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సమాజంలో బీసీలు రాజకీయ వివక్షకు గురవుతున్నారని, బీసీల మధ్య ఐక్యత లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని అన్నారు. ప్రభుత్వం బీసీ గణన చేపడమని చెప్పడం హర్షణీయమని, అందుకు అనుగుణంగానే బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదె నర్సయ్య, బీసీ సంఘం నాయకుడు ఖమ్మంపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుపై వెళ్లకుండా అడ్డుకుంటున్న వ్యక్తిపై ఫిర్యాదు

మోతె : ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించిన సీసీ రోడ్డుపై వెళ్లకుండా అడ్డుకుంటున్న వ్యక్తిపై గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన మోతె మండలంలోని అన్నారిగూడెంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారిగూడెంలోని గత ఏడాది గ్రామస్తుల అంగీకారంతో గ్రామ సర్పంచ్.. 8వ వార్డులో గల నాయిని ఉపేందర్ ఇంటి వద్ద నుంచి ఆలకుంట్ల ముత్తయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మించారు. అయితే సీసీ రోడ్డు నిర్మాణానికి తమ భూమిని కోల్పోయానని, కావున రోడ్డుపై ఎవరూ నడవకూడదని, బైకులు, ఆటోలు ప్రయాణించవద్దని గ్రామానికి చెందిన కొత్త కృష్ణయ్య గ్రామస్తులను అడ్డుకుంటూ అసభ్య పదజాలంతో తిడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు కొత్త కృష్ణయ్యపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

నడిగూడెం : మండలంలోని రామాపురం రెవెన్యూ పరిధిలో 190 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూముల నుంచి పలువురు దళారులు యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా ట్రాక్టర్లలో మట్టిని మునగాల మండలం కోదండరామాపురం, ఆకుపాముల గ్రామాల మీదుగా కోదాడకు తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నేరేడుచర్ల : వర్షాలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. శనివారం నేరేడుచర్లలోని అరిబండి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షంతో కోత దశకు చేరుకున్న పంట నేలమట్టం అయిందని తెలిపారు. పార్టీ నాయకులు కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత్ ప్రకాశ్, సిరికొండ శ్రీను, సోమయ్య, మధుబాబు, శ్రీధర్, సైదులు, ధనుంజయ, రాణమ్మ, రాములమ్మ తదితరులు ఉన్నారు.